యాదగిరీశుడి సన్నిధిలో గవర్నర్

- కుటుంబ సమేతంగా స్వామివారికి శుక్లా ప్రత్యేక పూజలు

దిశ, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :

రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా గురువారం కుటుంబ సమేతంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్నారు. తొలిసారిగా విచ్చేసిన గవర్నర్ దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేద మంత్రోచ్ఛరణలతో వారికి ఆశీర్వచనాలు అందజేశారు. ఆ తర్వాత ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, ఈవో భవాని శంకర్ గవర్నర్ దంపతులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. అంతకు ముందు గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ అనురాగ్ జ యంతి, ఎస్పీ అక్షాంశ్ యాదవ్ స్వాగతం పలికారు.

ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు క్లోజ్

- స్పీకర్ తుది నిర్ణయంపై కోర్టుకు తెలిపిన అసెంబ్లీ తరపు న్యాయవాది
- 10మంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని వివరణ
- కేసు ముగిసినట్లుగా ప్రకటించిన సుప్రీంకోర్టు

దిశ, తెలంగాణ బ్యూరో :

సుప్రీంకోర్టులో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసు ముగిసింది. ఈ మేరకు న్యాయస్థానం ప్రకటించింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నిర్ణీత గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవడంలేదంటూ బీఆర్ఎస్ పార్టీతోపాటు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి సుప్రీంకోర్టులో వేర్వేరు పిటిషన్లు వేసిన సంగతి తెలిసిందే. వీటిపై విచారణ చేపట్టిన కోర్టు స్పీకర్‌కు పలుమార్లు డెడ్‌లైన్ విధించింది. ఈ క్రమంలోనే తాజాగా ఈనెల 11వ తేదీ వరకు స్పీకర్‌పదిమంది ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి చేసి తీర్పును ప్రకటించారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టులో గురువారం విచారణ జరిగింది. కేసు విచారణ చేపట్టిన జస్టిస్ సంజయ్‌కరోల్, జస్టిస్ అగస్టిన్‌జార్జ్ మసీహల ధర్మాసనం ఆదేశాల ప్రకారం ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో 10 మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై స్పీకర్ తుది నిర్ణయం తీసుకున్నారని, ఇప్పటికే పిటిషన్లను పరిష్కరించారని స్పీకర్ తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ సుప్రీంకోర్టుకు వివరించారు. ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని కోర్టుకు తెలిపారు. సింఘ్వీ వాదనతో ఏకీభవించిన ధర్మాసనం కేసు విచారణ ముగిసినట్లుగా ప్రకటించింది. తుది తీర్పులను స్పీకర్ వెంటనే అధికారికంగా పబ్లిష్ చేయాలని సూచించింది. ఆ తర్వాత పిటిషనర్లకు కావాల్సిన డాక్యుమెంట్లను నాలుగు రోజుల్లో ఇవ్వాలని స్పష్టం చేసింది. కాగా 2024 మార్చిలో ప్రారంభమైన ఈ కేసు దాదాపుగా రెండేళ్లపాటు నడిచింది.

అన్నలు ఏకమవుతారా?

- దేవ్‌జీ, సోనూ వర్గాలు కలుస్తాయా?
- విభేదాలు వీడితే బలమైన శక్తిగా ఎదిగే అవకాశం
- తెలంగాణ పొలిటికల్ సర్కిళ్లలో సరికొత్త చర్చ

దిశ, తెలంగాణ బ్యూరో :

మాజీ మావోయిస్టులు దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి తదితరులు గురువారం సీపీఐ ఆఫీసుకు వస్తారని వచ్చిన వార్తల నేపథ్యంలో తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలైంది. వారి కార్యక్రమం రద్దయినా చర్చ మాత్రం కొనసాగుతూనే ఉంది. గత నెలాఖరులో డీజీపీ శివధర్‌రెడ్డి సమక్షంలో లొంగిపోయిన దేవ్‌జీ వర్గం.. తాము రాజకీయ జీవితం కొనసాగిస్తామని, చట్టబద్ధమైన పద్ధతుల్లో ప్రజల పక్షాన పోరాడతామని చెప్పిన విషయం తెలిసిందే. దీంతో వారి తదుపరి ప్రయాణంపై విప్లవోద్యమ అభిమానులు, రాజకీయ పరిశీలకుల్లో ఆసక్తి నెలకొన్నది. అక్టోబర్‌లో లొంగిపోయిన 'సోనూ-ఆశన్న' వర్గం.. అనంతరం సరెండర్ అయిన 'దేవ్‌జీ' వర్గాలు రెండూ కలిసి ఒకే వేదిక ఏర్పాటు చేసుకుని పోరాడవచ్చు కదా.. అనేదే ఈ చర్చ సారాంశం.

ఇద్దరి మార్గం ఒకటేనా?..

'సోనూ-ఆశన్న' వర్గం లొంగిపోయినప్పుడు వారిపై ద్రోహులు అంటూ ముద్ర వేసిన 'దేవ్‌జీ' వర్గం తాజాగా తాము కూడా చట్టబద్ధంగా పనిచేస్తామని చెప్పారు. దీంతో ఇద్దరి దారుల్లో తేడా ఏముందని విప్లవాభిమానులు, పరిశీలకులు ప్రశ్నిస్తున్నారు. ఆయుధాలు అప్పగించడం, అప్పగించకపోవడం కూడా ఇప్పుడు సమస్య కాదని, అందరూ చేసింది అదే కదా? అంటున్నారు. బయటకు రావడానికి కారణం.. దీర్ఘకాలిక సాయుధ పోరాట పంథా విఫలమైందని, తాత్కాలిక పోరాట విరమణే తక్షణ మార్గమని సోనూ వర్గం చెప్పి లొంగుబాట పట్టిందని, దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, చంద్రన్న, సుజాతక్క తదితరులు మాత్రం అనారోగ్యం, వృద్ధాప్యం.. అంటూ ఇతర కారణాలు చెప్పారని గుర్తుచేస్తున్నారు. కానీ భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన మాత్రం ఇద్దరూ చట్టబద్ధ పోరాటమే చేస్తామని ప్రకటించారని అంటున్నారు.

మొత్తం 3 వేలమంది పైనే..

భవిష్యత్ కార్యాచరణపై ఇద్దరి మధ్య పెద్దగా వైరుధ్యాలు లేనప్పుడు రెండు వర్గాలు ఏకమైతే బలమైన వేదిక తయారవుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 2024 జనవరిలో ఆపరేషన్ కగార్ మొదలైనప్పటి నుంచి 2026 మార్చి 10 వరకు మొత్తం 2,650 మందికి పైగా మావోయిస్టులు లొంగిపోయినట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయని, జైల్లో ఉన్నవారి సంఖ్య కలిపితే, ఇది మూడు వేలకు చేరువ కావచ్చని అంటున్నారు. ఇంతమంది పూర్తికాలం పనిచేస్తూ ఒక రాజకీయ పార్టీ లేదా వేదికను ఏర్పాటు చేసి నడిపిస్తే అనతికాలంలోనే ఒక బలమైన శక్తిగా ఎదిగే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

వామపక్షాలు కూడా కలిస్తే?..

దేవ్ జీ వర్గాన్ని తమ ఆఫీసుకు ఆహ్వానించిన సీపీఐ, సీపీఐ(ఎం), సీపీఐ(ఎంఎల్) గ్రూపులు కనుక మాజీ మావోయిస్టులతో ఏకమైతే, దేశ రాజకీయాల్లో కీలక మార్పు వచ్చే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ బలహీనమవుతున్న పరిస్థితుల్లో ఇది మంచి ప్రత్యామ్నాయంగా మారవచ్చని కూడా అంచనా వేస్తున్నారు. తెలంగాణ సాయుధ పోరాటం నుంచి నక్సల్బరీ-శ్రీకాకుళ పోరాటాలు, ఇప్పుడు మావోయిస్టుల దీర్ఘకాలిక సాయుధ పోరాటం ఫలించని నేపథ్యంలో అన్ని కమ్యూనిస్టు పార్టీలు కలిసి కొత్తదారి కోసం అన్వేషించడంలో తప్పేముందని ప్రశ్నిస్తున్నారు. సోనూ-ఆశన్న, దేవ్‌జీ వర్గాలు ఈ కోణంలో ఆలోచించాలని, తమ మధ్య ఉన్న ఇతర విభేదాలను పక్కన పెట్టి ప్రజల మేలు కోసం కలవాలని సూచిస్తున్నారు.

కొత్తదారి కోసం వెతుకుతున్నాం..

కొత్త రాజకీయ వేదిక కోసం ఆలోచిస్తున్నామని మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో సోనూ ఇప్పటికే పలుమార్లు చెప్పారు. గతవారం రాయ్‌పూర్ వెళ్లి ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ కార్యకలాపాలను పరిశీలించిన ఆశన్న టీం.. ఈ వారం తెలంగాణకు వచ్చి వెళ్లింది. వారి 5 రోజుల పర్యటనలో తమ కుటుంబాల సందర్శనతోపాటు వరంగల్ సమీపంలోని బట్టుపల్లిలో అమరుల కుటుంబాలను వారు పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆశన్న.. తాము చట్టబద్ధంగా పనిచేసే కొత్త దారి కోసం వెతుకుతున్నామని, ఇప్పుడున్న పార్టీల్లో అయితే చేరబోమని స్పష్టం చేశారు. తాము తొందర పడదల్చుకోలేదని, నలభై ఏళ్లుగా అన్నీ త్యాగం చేసిన తాము ఇకముందు కూడా ప్రజల కోసమే పనిచేస్తామని స్పష్టం చేశారు.

గిరిజనుల ఇళ్ల సంగతేంటి?

- లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి ప్రశ్న

దిశ, ఖమ్మం బ్యూరో :

గిరిజన కుటుంబాల పక్కా ఇళ్ల నిర్మాణ పురోగతిపై ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి గురువారం లోక్‌సభలో ప్రశ్న లేవనెత్తారు. ప్రధాన మంత్రి జనజాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్ (పీఎం-జేయూజీఏ) కింద షెడ్యూల్డ్ ట్రైబ్ (ఎస్టీ) కుటుంబాలకు పక్కా ఇళ్ల నిర్మాణంలో రాష్ట్రాల వారీ పురోగతి ఎంత? అర్హులైన గిరిజన కుటుంబాలను ఎలా గుర్తిస్తున్నారు..? ఈ కార్యక్రమాన్ని ఎప్పటికి పూర్తి చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుందని ప్రశ్నించారు. దీనికి కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి దుర్గాదాస్ ఉయికే లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా గిరిజన కుటుంబాలకు 20 లక్షల పక్కా ఇళ్లు నిర్మించాలనేది లక్ష్యమని, ఇప్పటివరకు వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 12,89,251 ఇళ్లకు అనుమతి ఇవ్వగా, వాటిలో 7,60,034 ఇళ్లు పూర్తయ్యాయని వివరించారు. కనీసం 500 మంది జనాభా ఉండి, అందులో 50 శాతం గిరిజనులు ఉన్న గ్రామాలను ఎంపిక చేస్తున్నట్లు చెప్పారు.

త్వరలో కేరళకు ఎస్ఈసీ టీమ్

- కొత్త తరహా ఈవీఎంల పరిశీలనకే..
- ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో పర్యటన

దిశ, తెలంగాణ బ్యూరో :

రాష్ట్రంలో త్వరలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం బృందం మూడురోజుల పాటు కేరళలో పర్యటించనుంది. ఇప్పటికే అక్కడ కొత్త తరహా ఈవీఎంల ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినందున ఈనెల 21 తర్వాత ఈసీ అధికారులు, సెంటర్ ఫర్ గుడ్‌గవర్నెన్స్ (సీజీజీ) అధికారులతో వెళ్లి పరిశీలన చేయనున్నారు. వీరితోపాటు సాఫ్ట్‌వేర్ అంశాలకు సంబంధించి సీజీజీ నిపుణులను వెంట తీసుకెళ్లనున్నారు. ఎన్నికల ప్రక్రియలో ఎదురైన సాంకేతిక ఇబ్బందులు, రాజకీయ పార్టీలు, ఓటర్లకు అవగాహన, సాఫ్ట్‌వేర్ వినియోగం తదితర విషయాలపై అధ్యయనం చేయనున్నారు. అయితే కేరళలో ఇటీవలే పర్యటించిన రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అక్కడి ఈవీఎంల విధానాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ క్రమంలోనే తెలంగాణ అధికారుల బృందాన్ని అక్కడికి పంపిస్తున్నారు. మరోవైపు రాష్ట్రంలో ఇప్పటికే ఒకేసారి రెండు రకాల ఓట్లు (ఎంపీటీసీ, జడ్పీటీసీ) వేసే విధంగా ఈవీఎంలను ఈసీఐఎల్ తయారు చేసింది. వీటితోనే కేరళ, మధ్యప్రదేశ్‌ఎన్నికలు నిర్వహించారు.

ముగిసిన 'కాళేశ్వరం' విచారణ

- ఏప్రిల్ 8న హైకోర్టు తుది తీర్పు
- జడ్జిమెంట్ తర్వాతే సీబీఐ యాక్షన్

దిశ, తెలంగాణ బ్యూరో :

కాళేశ్వరం కమిషన్‌నివేదికపై హైకోర్టులో వాదనలు ముగియగా తీర్పును రిజర్వ్ చేసింది. వచ్చే నెల 8వ తేదీన తీర్పు వెలువడనుంది. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులపై అవినీతి, అవకతవకలపై జస్టిస్‌పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించగా విచారణ అనంతరం కమిషన్‌నివేదికను సమర్పించిన సంగతి తెలిసిందే. అయితే కమిషన్ నివేదికను రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ అధినేత, మాజీసీఎం కేసీఆర్, మాజీమంత్రి హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్, మాజీ సీఎస్ ఎస్‌కే జోషి హైకోర్టులో పిటిషన్లు వేశారు. తమపై ఎలాంటి చర్యలు చేపట్టకుండా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే గురువారం పిటిషనర్ల తరపున న్యాయవాదులు వాదనలు వినిపించారు. కాగా ఇప్పటికే ప్రభుత్వం, కమిషన్ తరపు వాదనలు పూర్తి అయ్యాయి. దీంతో సీజే ధర్మాసనం తీర్పును వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. లిఖిత పూర్వక వివరాల సమర్పణకు రెండు రోజులు గడువు ఇస్తూ తుది తీర్పును ఏప్రిల్8న ప్రకటించనున్నట్లుగా పేర్కొన్నది. దీంతో హైకోర్టు తుది తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. మరోవైపు ఇప్పటికే సీబీఐ విచారణ కోసం అసెంబ్లీ తీర్మానం చేయడంతో కోర్టు జడ్జిమెంట్ అనుగుణంగా దర్యాప్తు సంస్థ వ్యవహరించనుందని సమాచారం.

వచ్చేనెల 5న విల్లాలకు భూమిపూజ

- హైకోర్టు న్యాయమూర్తుల కోసం భవనాల నిర్మాణం
- స్థలాన్ని పరిశీలించిన చీఫ్ జస్టిస్ ఏకే సింగ్

దిశ, తెలంగాణ బ్యూరో :

హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న హైకోర్టు భవన సముదాయంలో భాగంగా వచ్చే నెల 5వ తేదీన ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తుల కోసం నివాస విల్లాల నిర్మాణానికి భూమిపూజ చేయనున్నారు. ఇందులో భాగంగానే హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ రోడ్లు-భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, న్యాయమూర్తులతో కలిసి గురువారం ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. ఏప్రిల్ 5న భూమిపూజ చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVILE JUDGE, CYBERABAD, AT: RAJENDRANAGAR.
OS. NO: 33 OF 2026

Between:
Smt. Talapally Alivelu W/o Late T. Mallaiah, Age: 37 years, Occ: Housewife, R/o H.NO: 6-62, Kismatpur village, Gandipet mandal, Rangareddy Dist, ...Plaintiff

AND

1. The Tahsildar Gandipet Mandal RR. Dist
2. All consent ...Defendants

NOTICE

I Smt. Talapally Alivelu W/o Late T. Mallaiah, Age: 37 years, Occ: Housewife, R/o H.NO: 6-62, Kismatpur village, Gandipet mandal, Rangareddy Dist. Do hereby solemnly affirm the sate on oath as follows:

1. I am the deponent herein the plaintiff in the above suit as such well acquired with the facts of the case.
2. I submit that I am the wife of Late T. Mallaiah, the deceased. The said Late T. Mallaiah died intestate on **16-02-2018**, leaving behind me as his only surviving Legal Heir. Except me there are no other legal representatives to the late. T. Mallaiah.
3. I submit that I intended to obtain Legal Heir Certificate to avoid future legal complications for mutations and fulfil other legal formalities Accordingly, I approached the respondent/ Defendant No.1 authority on 13-09-2025 with all supporting documents to issue the legal heirs certificate certifying me as the legal heir of deceased T. Mallaiah but the defendant No.1 refused to issue the same and further advised to approach the component civil court of Law for obtaining the Legal Heir certificate.
4. In view of the above said circumstances, the Hon'ble court allowed petition and case No; **OS. No; 33 of 2026**, the Hon'ble court ordered on 22-02-2026, for the publication in Disha daily Newspaper. Hyderabad/ Ranga Reddy Dist, and the publication submitted before this Hon'ble court on 24-03-2026.

By court ordered
Sd/- (Deshala Divya Sree)
Advocate
H. No: 5-6-150/5
Manikyamma Colony
Near SC. Boy Hospital
Rajendranagar. RR. Dist
Cell. No: 7288860986

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE R. R. DISTRICT
At: CHEVELLA
I.A.NO. 636 of 2023
IN
O.S.NO. 208 of 2006

BETWEEN:
Smt. Buchamma ...Petitioner/Plaintiff

AND

C.Pentaiah and others ...Respondents/Defendants

To,
1. Chinnagoni Ramulu S/o. Late Pentiah Aged about: years, Occ: Agriculuture
2. Chinnagoni Manjula W/o. Balraj Aged about: 45 years, Occ: Agriculture
3. Chinnagoni Ajay Kumar S/o. Late Balraj Aged about: 24 years, Occ: Agriculture
4. Chinnagoni Akhila D/o. Late Balraj
5. Mallamma D/o. Pentaiah Aged about: 55 years, Occ: Agriculture
6. Chinnagoni Nagamma D/o Pentaiah Aged about: 53 years, Occ: Agriculture
7. Chinnagoni Amruthamma D/o. Late Pentaiah Aged about: 50 years, Occ: agriculture
8. Chinnagoni Jangamma D/o. Late Pentaiah Aged about: 48 years, Occ: Agriculture
9. Chinnagoni Pramila D/o. Pramila Aged about: 46 years, Occ: Agriculture
10. Smt. Jangamma W/o. Kistaiah Aged about: 55 years, Occ: House hold
11. Chinnagoni Yadamma D/o. Late Buchaiah Aged about: 53 years, Occ: House hold
12. Chinnagoni Sathyanarayana S/o. Late Buchaiah Aged about: 54 years, Occ: Agriculture
13. Chinnagoni Kalamma W/o. Late Bala Raju Aged about: 50 years, Occ: house hold
14. Chinnagoni Vamshi S/o. Late Bala Raju Aged about: 30 years, Occ: not known

All R/o. Kowkuntla Village, Chevella mandal, R.R.District.

15. Sri P.Chandrashekar S/o. P.Ashok Aged about: 35 years, Occ: Business
16. Sri P.Samuel S/o. Gangaiah Aged about: 55 years, Occ: Business
17. P.Suresh S/o. Gangaiah Aged about: 50 years, Occ: Business

No. 15 to 17 R/o. H.No. 1-101/1A, Masid Banda (Kondapur) Village, Sherilingampally Mandal, Ranga Reddy District.

NOTICE

Please take notice that the Petitioner/plaintiff named above has filed the above Petition under section 5 of limitation Act seeking the condone the delay along with restoration petition and the said matter is posted on 24.03.2026 for your appearance. Therefore you are hereby informed to attend and appear before the Hon'ble court on 24.03.2026 at 10.30 am either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.

"BY ORDER OF THE COURT"
B.SRINIVAS REDDY
K.Sai Ram
P.Mallesham
Advocates
 # 4-1-474, MIG-85, Phase-II
Alampally, Vikarabad- 501101
Cell: 9949199190

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
Central Bank of India
1911 से आपके लिए "सेंट्रल" "CENTRAL" TO YOU SINCE 1911

ఇ-వేలం అమ్మకపు నోటీసు
(SARFAESI చట్టం 2002 క్రింద)
ప్రాంతీయ కార్యాలయం,
బ్యాంక్ స్ట్రీట్, కోఠి, హైదరాబాద్, 500095. కాంటాక్ట్: 9390248401

అనుబంధం-4-ఎ (రూల్ 8(6) లోని నిబంధనలను చూడుము)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయునది ఏమనగా క్రింద వివరించిన స్థిరాస్తిని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా/కుదువ పెట్టగా, వాటిని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అధీకృత అధికారి, సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా **భౌతికముగా/లాంఛనప్రాయముగా** స్వాధీనము చేసుకుని, రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల) నుండి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి రావల్సిన బకాయి మొత్తాన్ని వసూలు చేసుకొనుటకు తేది **26.03.2026**న "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" "ఏది ఎలా ఉంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడును. వేలం నేపథ్యంలోనున్న ఆస్తి యొక్క రిజర్వు ధర మరియు బయానా సంబంధిత అస్తుల వివరాలకు ఎదురుగా తెలుపబడి ఉన్నవి.

క్ర. సం.	రుణగ్రహీతల / హామీదారుల / తనఖాదారుల పేరు మరియు బ్రాంచ్ యొక్క సంప్రదింపు వివరాలు	స్థిరాస్తుల వివరణ/ స్వాధీనత రకం	అధీకృత అధికారి పేరు & సంప్రదింపు నెం.	డిమాండ్ నోటీసు తేదీ & బకాయి మొత్తం	రిజర్వ్ ధర / 10% బయానా / పెంపుదల మొత్తం
1	శ్రీమతి ఐశ్వింధర్ కౌర్ (దరఖాస్తుదారు) శ్రీ మనీందర్ సింగ్ మిస్టర్ (సహ దరఖాస్తుదారు) శ్రీ నిరంజన్ సింగ్ మిస్టర్ (సహ దరఖాస్తుదారు) (బ్రాంచ్: బేగంపేట్ బజార్ శ్రీ జి రవి బ్రాంచ్ హెడ్, కాంటాక్ట్: 6304903716	హైదరాబాద్- 500075, రంగారెడ్డి జిల్లా, గండిపేట్ మండలం, ఎంజెబిసి కాలేజ్ ఎదురుగా, నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.లు 31/భాగము & 37/2 లలోని "ఫ్రంట్‌లైన్ సెవెన్"గా పిలువబడే అపార్ట్‌మెంట్, సెల్లార్ ప్లస్ 7 ఫ్లోర్‌లోని ఒక కార్ పార్కింగ్ స్పేస్‌తో 55 చ.గ.ల భూమి అవిభాజ్య వాటాతో పాటు 1945 చ.అ.ల విస్తీర్ణము గల స్టాండర్డ్ ఏరియా, ఇ బ్లాక్, 12వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 1206 (పశ్చిమ ముఖంగా) గల నివాస ఫ్లాట్ యావదాస్తి. **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పశ్చిమం: కారిడార్. **భూమికి సరిహద్దులు:** ఉత్తరం: సర్వే నం.31/1లోని భూమిలోని భాగం; దక్షిణం: 100 అడుగుల రోడ్డు; తూర్పు: సర్వే నం.31/2 & 37/2 లలోని భూమిలోని భాగం, పశ్చిమం: సర్వే నం. 31/2 & 33/2 లలోని భూమిలోని భాగం **(బ్యాంకు వద్ద లాంఛనప్రాయ స్వాధీనతలో ఉంది)**	మొహమ్మద్. మిన్హాజ్ ఆలం చీఫ్ మేనేజర్ కాంటాక్ట్: 6304903718	19.06.2025 Rs. 1,49,94,640.57 వడ్డీ + ఇతర ఛార్జీలు	Rs.1,66,30,200.00 Rs.16,63,020.00 Rs.50,000.00
2	శ్రీ రాచమల్ల సంజీవ్ (దరఖాస్తుదారు) & శ్రీమతి రాచమల్ల సుజాత (సహ దరఖాస్తుదారు) (బ్రాంచ్: చార్మినార్ శ్రీ మిన్హాజ్ ఆలం బ్రాంచ్ హెడ్, కాంటాక్ట్: 6304903718	తెలంగాణ- 500064, హైదరాబాద్, హస్సేని ఆలం, దూద్ బౌలి, సుఖి మీర్ కమాన్ వద్ద ఉన్న 128.74 చ.మీ.లకు సమానమైన 154.00 చ.గ.ల విస్తీర్ణము గల మున్సిపల్ నెం. 20-2-217 గల నివాస గృహం యావదాస్తి. ఇంటి సరిహద్దులు: ఉత్తరం: ఇం.నం. 20-2-202; దక్షిణం: రోడ్/లేన్; తూర్పు: ఇం.నం. 20-2-216; పశ్చిమం: ఇం.నం. 20-2-218. **(బ్యాంకు వద్ద భౌతిక స్వాధీనతలో ఉంది)**	మొహమ్మద్. మిన్హాజ్ ఆలం చీఫ్ మేనేజర్ కాంటాక్ట్: 6304903718	04.12.2021 Rs. 24,76,585.02 వడ్డీ + ఇతర ఛార్జీలు	Rs.44,17,200.00 Rs.4,41,720.00 Rs.50,000.00
3	శ్రీ పొనుగోటి విష్ణు వర్ధన్ (రుణగ్రహీత) శ్రీమతి పొనుగోటి లతమ్మ (సహ రుణగ్రహీత) బ్రాంచ్: హైదరాబాద్ శ్రీ కె ఎం వెంకటేష్ బ్రాంచ్ హెడ్, కాంటాక్ట్: 6304903700	తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ గ్రామం & జి.పి. మున్సిపాలిటీ, సూరజ్ గార్డెన్ సమీపాన, శాటిలైట్ టౌన్, శ్రీ శ్రీ పంచవటి ఎన్క్లేవ్ వద్ద ఉన్న 250.8 చ.మీ.లకు సమానమైన 300 చ.గ.ల విస్తీర్ణము గల సర్వే నెం. 39/పార్ట్, 40/పార్ట్, 42/పార్ట్‌లోని ఆమోదించబడిన లేఅవుట్ పర్మిట్ నెం. 12497/ఎంపి2లోని నివాస ఫ్లాట్ నెం. 41 యావదాస్తి. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 51; దక్షిణం: 33' వెడల్పు రోడ్; తూర్పు: ఫ్లాట్ నెం. 40; పశ్చిమం: ఫ్లాట్ నెం. 42. **(బ్యాంకు వద్ద భౌతిక స్వాధీనతలో ఉంది)**	శ్రీ కె.ఎం. వెంకటేష్ చీఫ్ మేనేజర్ కాంటాక్ట్: 6304903700	01.10.2025 Rs. 92,31,894.37 వడ్డీ + ఇతర ఛార్జీలు	Rs.81,00,000.00 Rs.8,10,000.00 Rs.50,000.00

ఇ-వేలం తేదీ: 26.03.2026 సమయం: మ.02:00 గం.ల నుండి సా. 05:00 గం.ల వరకు 10 నిమిషాల ఆటో పొడిగింపుతో

వేలం బ్యాంక్ యొక్క ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ https://baanknet.com (PSB అలయెన్స్ ప్రైవేట్ లిమిటెడ్) ద్వారా నిర్వహించబడుతుంది. బిడ్డర్ తన మొబైల్ నంబర్ మరియు ఇమెయిల్-ఐడిని ఉపయోగించి ఇ-వేలం ప్లాట్‌ఫామ్ https://ibaanknet.com/ లో నమోదు చేసుకోవలెను. ఇ-శెడ్యూల్‌లో భాగంగా షరతులను సిస్టమ్ ధృవీకరిస్తుంది. ఆసక్తిగల బిడ్డర్లు/కొనుగోలుదారులు వేలం సమయానికి ముందు/ఆలోగా ఆన్‌లైన్ విధానము (అనగా NEFT/Transfer/UPI/యెస్ బ్యాంకింగ్) ఉపయోగించి బయానా మొత్తాన్ని అతని గ్లోబల్ ఇఎండి వాలెట్‌లో బదిలీ చేయవలెను. అతని వాలెట్‌లో తగినంత బయానా ఉన్న తర్వాత మాత్రమే, ఆసక్తిగల బిడ్డర్ ఇ-వేలం తేదీన బిడ్ చేయగలరు. బిడ్డర్ యొక్క గ్లోబల్ వాలెట్ బిడ్డింగ్ సమయంలో తగినంత బ్యాలెన్స్ (>=EMD amount) కలిగి ఉండవలెను. వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు www.centralbankofindia.co.in సెక్యూర్డ్ క్రెడిటర్ లేదా వేలం ప్లాట్‌ఫామ్ https://baanknet.com (PSB అలయెన్స్ ప్రైవేట్ లిమిటెడ్) ఇమెయిల్: support.baanknet@psballiance.com లో అందించిన లింక్‌ను రెఫర్ చేయగలరు. అమ్మకం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఆఫ్ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సూచించబడిన రూల్స్/ నిబంధనలకు లోబడి ఉండును.

అధీకృత అధికారికి తెలిసినంత వరకు మరియు సమాచారం మేరకు, ఆస్తులపై ఎటువంటి తాకట్టు రుణబారాలు లేవు. అయినప్పటికీ, బాగోరు బిడ్డర్లు వారి బిడ్‌ను దాఖలు చేసే ముందు వేలంలో ఉంచి